Reg. No. 757

# అభినవసరస్వతి

యను నొక మాసపత్రిక.

నాగరఖండ స్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జనపాటి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపఁబడుచున్నది.

జనపాడు.



సంపుటము 18 | 1926 సం॥ నవంబరు నెల. | సంచిక 8

## విషయములు.



చందానిర్ణయము సంవత్సరమునకు

| | | | |
|---|---|---|---|
| ప్రధానపోషకులకు | రు 25 0 0 | సహాయులకు | రు 5 0 0 |
| పోషకులకు | రు 10 0 0 | చందాదారులకు | 3 0 0 |

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry,
author of Nagarakhandam, Swarnakaravyavaharam
etc., etc.

## ప్రధానపోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు, వెనికేపల్లి.
౨ శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరి స్వాములవారు, చినవీరవెల్లి.
౩ బాకరాజు పరాంకుశరావుదేశాయిగారు. యాడవరం.
౪ రామశింగుగారు- నెల్లుట్లపాపురసంస్థానముల మేనేజరు- నెల్లుట్ల.
౫ శ్రీపదవ్యేంకటశేషారెడ్డి రామచంద్రారెడ్డి దేశముఖుగార్లు, అల్లాదుర్గసంస్థానము.

## పోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు అభినవ విరూపాక్ష పీఠాధిపతులు, జామిఅగ్రహారం.
౨ ఎనమంద్ర లక్ష్మీనరసింహముగారు, మర్చెంటు, బెజవాడ.
౩ రాజా వెంకటాద్ర్యప్పారావు, బహదరుగారు, వుయ్యూరుయెస్టేటు.
౪ రాజామంత్రిప్రగడ వెంకటహనుమంతరావు, రాఘవరావుగార్లు, లింగగిరి.
౫ తంగెడ నరసింహారావుగారు, కరణం, మోర్జంపాడు.
౬ శ్రీరామయాంబికా పుస్తకభాండాగారము, లక్ష్మీనర్సాపురము.
౭ లింగాల వెంకటరెడ్డి దేశముఖుగారు, కుందవరము
౮ చారబుడ్డి రత్నారెడ్డిపటేలుగారు, న్యాలపోగుల
౯ లింగాల సీతారామరెడ్డి బండారెడ్డి, దేశముఖుగార్లు- నారాయణపురము
౧౦ టి. లక్ష్మణసింగుగారు, జొనగాం
౧౧ నెల్లుట్ల నరసింహారావుగారు, జొనగాం
౧౨ రంగాచారులుగారు, ముక్తాగారు, దేశముఖు, మసీదుపల్లె.
౧౩ చేకులపల్లి కృష్ణారెడ్డిగారు, కేశవాపురము.
౧౪ జాగర్లమూడి కుప్పుస్వామినాయఁడుగారు, కారంచేడు
౧౫ పిశుపాటి వెంకటరాయశర్మగారు, కరవది
౧౬ శ్యామాపంతుల వెంకటేశ్వరరావుగారు, తహశీల్దారు, సిరిసిల్ల.
౧౭ గూడూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యాగారు, మానెకొండూరు
౧౮ తిరుమలనల్లాన్ చక్రవర్తి వరదాచార్యులఅయ్యవార్లంగారు- శాతాపురం
౧౯ కొత్వాలి వెంకటేశ్వరరావుగారు, సంగెం

---

## సహాయులు

౧ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రిగారు, చెన్నపట్టణము.
౨ బుడంపాటి సుబ్బయ్య గారు, మర్చంట్, కాకినాడ
౩ సంగెం రామారావుగారు, సంగెం
౪ పెద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు బెజవాడ
౫ నెల్లుట్ల కేశవరావు దేశముఖుగారు, నెల్లుట్ల
౬ రంగావఝ్ఝుల రంగయ్యగారు, నర్సారావుపేట

# అభినవసరస్వతి.

సంపుటము ౧౮ { జానపాడు
క్షయ సం॥ కార్తికమాసము } సంచిక ౮

## అస్పృశ్యతా నివారణఖండనము.

శ్రు॥ యో బ్రహ్మాణం విదధాతి పూర్వం-యోవై వేదాగంశ్చ ప్రహిణోతి తస్మై- తగంహిదేవ మాత్మబుద్ధిప్రకాశం ముముక్షుర్వై శరణ మహం ప్రపద్యే.

శ్లో॥ ప్రకాశయితు మాత్మానం భక్తానాం హితకామ్యయా
అవతీర్ణో జగన్నాథ శ్శాస్త్రరూపేణవై ప్రభుః

భగవంతుఁడు లోకోద్ధరణను గోరి శాస్త్రరూపముగా నవతరించెను; గాన శాస్త్రము భగవత్స్వరూపమని తెలియునగును. దానినే ధర్మమని చెప్పుదురు. అం దనేకవిభాగములుగలవు. కొన్ని వేదప్రతిపాదితములుఁ గొన్ని ఋషిప్రోక్తములు మున్నగునవి. వీనిలోఁ గొన్ని జాతిధర్మములుఁ గొన్ని యాశ్రమ ధర్మములు, ఇంకను గొన్ని మత విషయకములు సంకీర్ణములు మొదలగునవియుఁ గలవు. ఇవియన్నియు భగవదంశసంభూతులు బ్రహ్మణ్యులు నగు ఋషులచేఁ బరిపాలితములగుచు నాకస్మికముగా రాక్షసాదిక్రూరులచే నేదేని విఘ్నమాచరింపఁబడినపుడు "యదాయదాహిధర్మస్య గ్లానిర్భవతిభారత, అభ్యుత్థానమధర్మస్య తదాత్మానంసృజామ్యహ" మను గీతావచనరీతిగా భగవంతుఁడు తా నేదేని యొకానొక యవతారమెత్తి ధర్మవిఘ్నకరులగు రాక్షసాదుల నిర్మూలించి ధర్మోద్ధరణఁజేయుచుండును. అట్టి ధర్మములను మహర్షులు సంస్కరించి గ్రంథరూపములుగా లోకమున విస్తరింపఁజేసియున్నారు. సృష్టిమొదలుకొని ప్రపంచమంతయు నాధర్మముల యందే యాధారపడియున్నది. కనుకనే దీనిని సనాతనధర్మమనిగూడ వాడుదురు. దీనియందు బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులను నాల్గు జాతులవారు గలరు. వీ రీశ్వరేచ్ఛ ననుసరించి బ్రహ్మచే మొదట

సృష్టింపఁబడిరి. వీరికిఁ బ్రత్యేకగుణకర్మములు గలవు. అవియన్నియు ధర్మశాస్త్రములనుండి తెలిసికొనవచ్చును. ఇట్లుండఁగా ధర్మమునకు మధ్యమధ్య విఘ్నము కలుగుట నైజమేకనుక నిపుడును ధర్మద్వేషులగు వారు కొందఱు బయలుదేరిరి. వారిలో ముఖ్యులు సంఘసంస్కర్తలను నొకతెగవారు.

వీరంతగా వర్ణాశ్రమ ధర్మములఁ బాటింపరు. చార్వాకులా కారు. వీరికి దేవుఁడు గలఁడఁట. బౌద్ధులా కారు. వేదములలోనివికొన్ని ప్రమాణములఁట. ధర్మశాస్త్రములయం దంతేయఁట. ఆర్యులా కారు. మఱెవ్వరు? ఎవ్వరును గారు. వీరియం దన్నితరగతులవారును గలరు. వారిలో సత్కులప్రసూతులును గలరు. కొందఱు సంకరులు వర్ణభ్రష్టులు విధవాధవులు గూఢోత్పన్నులు మొదలగువారు కలరు. శ్లో॥ భ్రష్టస్య కావాగతి రన్నట్లు సత్కుల ప్రసూతులగువారు గూడ భ్రష్టులగుట కడుఁ జింత్యము. వీ రెందుకుఁ జెడరు? వీరు బాల్యయౌవనములు హూణవిద్యాభ్యాసముతోఁ గడపుదురు. తదుపరి ధనార్జనను గోరి యేసీచులతోనో సాంగత్యము సేతురు. వీరు చదివినహూణవిద్యయందుఁ గల ధర్మములు, తద్దేశాచారమన్న మిక్కిలి యిష్టము. పూర్వాచార పరాయణులన్న ద్వేషము, పరిహాసాస్పదము. ఇఁక వీ రెట్లు సనాతన ధర్మముఁ బాటింపఁగలరు? అయినను వీరు చదువునపుడు ద్వితీయ భాషగాఁ దీసికొన్న సంస్కృతమో లేక యాంధ్రమో యుండునుగనుక దానిసాహాయ్యమున సంపూర్ణపాండిత్యముగలవారివలె బ్రహ్మణ్యులైన ఋషులను నిందించుచు విమర్శనలు మొదలుపెట్టుదురు. ఇదిగాక వీరికి ముఖ్యమైన పట్టుదల వర్ణసాంకర్యవిషయము. జాతిభేదముపోయినఁ గాని దేశము బాగుపడదఁట. అందువలననే యితరదేశములు బాగుపడినవఁట! మనదేశమున వేదశాస్త్రములయందు నమ్మకము వర్ణాశ్రమ ధర్మములు యజ్ఞములు మొదలగునవి యెంత వఱకుఁ జెడవో యంతవఱకు దేశము మంచిస్థితిలోనే యుండును. అవి చెడుటవలన దేశము చెడుట తటస్థించునని యూహించుటకు వారి కా బుద్ధిచతురత యెక్కడిది? వీరికి జన్మాంతరసంస్కారమువలనఁ గలిగినది చండాలోద్ధరణేచ్ఛ. అనఁగా వారిని పైకెత్తుట. జన్మాంతరీయమహా

పాపములవలనఁ జండాలురై యనేకజన్మములెత్తవలసియుండఁగా వీ రుద్ధరించుటయెట్లో. వీరికంత శక్తియున్నఁ బాపఫలమనుభవించుచున్న జాత్యంధాదుల నేలయుద్ధరింపరాదో. శునకసూకరాదుల నేల గోవులఁ గాఁ జేయఁగూడదో! తెనాలిరామలింగఁడునల్లకుక్కను గపిలగోవునుగాఁ జేయఁబూనినట్లు వీరును జండాలోద్ధరణఁ జేయఁబూనిరి. ఈపేరుగల వారు ధర్మశాస్త్రములందుఁ గలరు. వీరు పై ప్రసిద్ధజాతులలో వర్ణా శ్రమభ్రష్టులును బ్రహ్మహత్యాదిమహాపాపములఁ జేసి కడపట మహా నరకముల ననుభవించి చండాలురై పుట్టిరి. ఇదిగాక పై ప్రసిద్ధజాతులయం దనులోమవిలోమములవలనఁ గొన్ని సంకరజాతు లేర్పడినవి. అం దత్యంత సంకరులు చండాలురు నిషాదులు మొదలగువారు. వీరెల్లరు నప్పటినుండి యిప్పటివఱకును గ్రామబాహ్యులై నీచకృత్యములఁ జేయుచుందురు.

ధర్మశాస్త్రములందుఁ జెప్పఁబడిన యస్పృశ్యములగు పదార్థములలోఁ జండాలురును గలరు. చండాలసూతికోదక్యాపతితశవఖర శ్వాదిస్పర్శనే తత్స్పృష్టస్పర్శనేచ శూద్రాదిస్పర్శనే కాకకుక్కుటగృధ్రి పిడ్వరాహోష్ట్రి వృకగోమాయు వానరమానుషాస్థిరక్తవిష్ఠామూత్ర పురీషరేతోమజ్జరథ్యాకర్దమతోయాదిస్పర్శనే భోజనే బిడాలపుచ్ఛస్ప ర్శనేచ శావే శవగృహాగమనే శవాగమనాదిషుచ స్నానం కర్తవ్యం. ఈపూర్వోక్తపదార్థ స్పర్శయందు స్నానముచేయవలెనని పరాశరమాధ వీయధర్మశాస్త్రమందుఁ గలదు. శ్లో॥ చండాలాదిసుసంస్పర్శే వారు ణంస్నాన మాచరే త్తని వృద్ధమనువు చెప్పినాఁడు. శ్లో॥ఛాయామంత్యస్య పాకాదే స్స్పృష్ట్వా స్నానం సమాచరేత్। చత్వారింశత్పదాదూర్ధ్వం ఛాయాదోషోనవిద్యతే॥ యనిస్మృతిరత్నమందుఁ జెప్పఁబడినది. శ్లో॥ చండాలస్పర్శనేచైవ సచేలస్నానమాచరేత్। చండాలైస్సహాసుప్తంతు త్రిరాత్రముపవాసయే॥త్తని పరాశరమాధవీయమందుఁ గలదు. ఇట్లు నిష్పక్షపాతబుద్ధితో నేకకంఠముగా నుపపాదించియుండఁగా నసూయా గ్రస్తులైనవారి కనుల కెట్లగపడును? సృష్టియనఁగా నేమి? నానా విధభూతములఁ గలిగించుటయే. వానిలో జరాయుజాది చతుర్భేదములు

గలవు. అందును ననేకవిభాగములుగలవు. అవియన్నియు నీశ్వరసంకల్పసంజాతములుగాక పౌరుషేయములా? ఈశ్వరసంకల్పము నెవ్వఁడు మార్పఁగలఁడు. కనుక "కేవా నస్యుః పరిభవపదం నిష్ఫలారంభయత్నా" యనునట్లిది వ్యర్థప్రయత్నమే కాని లాభకారి కానేరదు. చండాలురకును గొన్నిధర్మములుగలవు. తద్ద్వారమున వారును గృతార్థులు కావచ్చును.

## విజ్ఞాపన

ఓ యాధునికులగు సంఘసంస్కర్తలారా! మీ పితృపితామహులధర్మముల నిర్మూలింపకుఁడు. హూణవిద్య నుదరపోషణకొఱ కభ్యసించినంతమాత్రముచేత మీవంశములు సద్వంశములు కాకపోలేదు. సంకరులబోధలను వినకుఁడు. లోకోద్ధరణేచ్ఛ మీకుఁ గలదేని పితృమాతృవంచకులై స్వకర్మములవీడి సురాపానాదిదుష్కర్మములాచరించు దుష్టుల నుద్ధరింపుఁడు. పూర్వ మీభరతఖండమెంతటిభాగ్య మనుభవించె? నేఁటికి సత్క్షత్రియులఁ గోలుపోవుటయే కాక చండాలాది సంకరదుస్స్థితినిగూడ ననుభవింపవలయునా? బ్రాహ్మణుఁడేల యగ్రజాతియయ్యెనో భారతాదిగ్రంథములందుఁ జూడుఁడు.

అట్టిబ్రాహ్మణులిపుడు సాంకర్యమునుబొంది యజ్ఞాదులు లేకపోయినను జీవగకుఁ జండాలసంసర్గముతో శరీరము విడువవలయునా? సోదరులారా! మావాక్యములు రుచింపనియెడల సంఘమునుండి మీరు వేఱై వారిని మీతోఁగలుపుకొనుటయో లేక వారితో మీరు గలియుటయో యొనర్పుఁడు. అంతేకాక పూర్వాచారపరాయణులై యే పాపమెఱుఁగక స్వధర్మములతోఁ గాలముగడపు స్మార్తలును సదాచారసంపత్తిగలిగి పతివ్రతలై లోకోద్ధారిణులైన స్త్రీలును హూణవిద్యనభ్యసించినను నభ్యసింపకపోయినను నుదరపోషణకొఱకేదో యొకపాటుపడుచుఁ బ్రస్తుతస్థితికి లోలోనఁగుందుచుండెడువారును నింకఁ గలరు. మీరు చెడుటయేకాక వారల నేల చెఱచెదరు? వేదార్థముల మార్పకుఁడు. శాస్త్రములకు వ్యతిరేకార్థములఁ జెప్పకుఁడు. అవి యెవరియంతటవారు మార్చునవి కావు. అట్లెన్ని మార్పఁగలరు? అనే

కుల కనేకేచ్ఛలుగలవు. అవన్నియు నందుఁ గూర్చునురా? అట్లైన శాస్త్రిములేల? శాస్త్రములు లేకున్న మన కాధారమేమి? తెలియుఁడు. ఈశ్వరేచ్ఛ ననుసరించి ధర్మమును గాపాడితిరేని భగవంతుఁడు మీకు మంగళములఁ బ్రసాదించును.

## — బ్రాహ్మణునిస్థానము. —

ప్రస్తుతము నాకొక యుద్యోగము కావలసియున్నది. అయితే నాదురదృష్టమువల్ల నేను గౌర్నమెంటువారికి పనికిరాకపోయాను. ఎందుకో తెలుసా? నేను బ్రాహ్మడినిగనుక. వారంతటితో విడువలే. అనేకమందికి జీవనోపాధిని గల్పించుచున్న యస్. ఐ. రైల్వేకంపెనీవారు సహితము బ్రాహ్మణేతరులనే చేరదీయుచున్నట్లు వినుచున్నాను. ప్రతివారము ప్రకటింపఁబడుచున్న పోర్టు సెంటుజార్జి గజెటునందు "బ్రాహ్మణేతరులే కావలెను; బ్రాహ్మణేతరులకే ప్రాముఖ్యత నొసంగవలెను. బ్రాహ్మణేతరులే ముఖ్యము. దరఖాస్తుదారులు బ్రాహ్మణేతరులై యుండవలెను" అను రాచకీయ ప్రకటనలను జూచుచున్నాను. ధనవంతులగు బ్రాహ్మణులుసైతము బ్రాహ్మణునికి సాయముచేసిన గౌర్నమెంటువారి మనస్సునకు కష్టముగల్గచేసినవార మగుదుమేమో యనియు దానిని రాజద్రోహముక్రింద నెంచెదరేమోయని భయపడుచున్నారు. కాని గౌర్నమెంటువారి యోగక్షేమముకొరకు బ్రాహ్మణులకే యుద్యోగము లీయవలెనని నాతలంపు. ఏలననగా యానిరుద్యోగులెల్లరు నాన్‌కోఆపరేషన్ మతమును స్వీకరించి చర్ఖాలను చేతబట్టి దేశదేశముల దిరుగుచు తమ మతమునుగూర్చి యుపన్యాసముల గావించుచుందురు. వారి యుపన్యాసములూరకే బోక కొంత మార్పునకు కారణమగును. ఈఅల్లరి నణచుటకు గౌర్నమెంటువారు కష్టపడవలసివచ్చును. వారిజైలుఖానాలన్నియు నీనాన్‌కోఆపరేషన్ మంత్రో

పాసకులగు యతిథులచే నిండిపోవును. ఈయతిథులకై యెంతయో ద్రవ్యము ఖర్చుపెట్టవలసివచ్చును.

మరియు నేను బ్రాహ్మణుడనగుటచే పనికిరానని వారు నిరాకరించుట యింకొకవిధముగా యోచించినచో నిరర్థకమగుచున్నది.

ఏలననగా బ్రాహ్మణునకుండవలసిన లక్షణము లేమిటి. వానికి గుర్తుఏమిటి ? వేకువను లేచి కాల్యకృత్యముల దీర్చికొని, స్నానసంధ్యాద్యనుష్టానముల నెరవేర్చికొని, దేవపూజ అధ్యయనము వేదపాఠము మొదలగునవి గావించుట. దేవునితోడుగా దీనిలో నొక్కటియు నాకు తెలియదని ప్రమాణముచేసి చెప్పగలను. మరియు శాస్త్రములు ఏకాదశినాడు పౌర్ణమి అమావాశ్య మొదలగుదినములయందు క్షౌరము చేసికొనగూడదని నిషేధించుచున్నవట. గాని నేనేర్చినవిద్య కనుకూల వేషమును దాల్చవలెనన్న తలకాయ వారమునకు రెండుపర్యాయములు క్షౌరము చేసుకొనుచున్నాను. అందులో ముఖక్షౌరము దినమువిడచి దినము చేసుకొనుచున్నాను. ఇది మంచిరోజు యిది చెడ్డరోజుఅని చూచుటలేదు. నాలోనున్న బ్రాహ్మణత్వమును తీసివేయుటకిది చాలదా ! మరియు క్షౌరముజేసికొనినపుడెల్ల క్రొత్తయజ్ఞోపవీతమును దాల్పవలెనట. ఇదినాకు సాధ్యమగునా ! నాక్షౌరములు అనంతము లగుటచే ప్రతిసారి క్రొత్తజంధ్యము వేసికొనినచో నాకెవరైన జంధ్యములు అందించగలరా! ఇదిసరే నాకుసంస్కృతము ఒకముక్క రాకపోయినను బైబులు మాత్రము మూడునాల్గుసార్లు చదివితిని. నేను బి. ఏ. పరీక్షలో నుత్తీర్ణుడనైనపుడు వై. యం. సి. ఏ. వారిచే నాకు బహుమతిగా నొసంగబడిన చక్కని బైబులుప్రతిమాత్రము నావద్ద కలదు. ఈహంశములు నన్ను బ్రాహ్మణునిగాక బ్రాహ్మణేతరులలో నగ్రగణ్యుని జేయజాలవా. ఇట్టినన్ను గౌర్నమెంటువారు నిరాకరించుట యందర్థమున్నదా ? ఒకవేళ గౌర్ణమెంటువారు "నేను బ్రాహ్మణేతరుడను" అనిచెప్పుకొనుమన్న వారునాకు గొప్పయుద్యోగమేదేని ప్రసాదింపనున్నచో నిరభ్యంతరముగా నిష్కల్మషముగా బ్రాహ్మణేతరుడనని చెప్పుకొందును. అవుసరమైనచో నేనాప్రకారము వ్రాసి

యిచ్చి నేనింతటనుండి బ్రాహ్మణేతరుడనని పోర్టుసెంటుజార్జి గజెటులో ప్రకటింపజేతును.

గానియీద్యోగద్వారము నాకు మూసివేయబడినది. ఆహా! ఆహా! ఇదంతయు ఏమి తెలియ జేయుచున్నదంటే......బహుశా యిప్పటి బ్రాహ్మణు లదృష్టవంతులగుటచే యిట్టి రోజులు వచ్చినవిగాబోలు. ఇక వారు సేవజేయ వలసిన అగత్యములేదు కాబోలు. వారు యితరులకు సేవకులుగా నుండరుగాబోలు. అయితే యీమార్పునాకు మరింత సంతోషమే. ప్రస్తుతము చెరుపుగా దోచినను దేవుడొసంగున దెప్పుడును మనమేలుకొరకేకదా ? విరాగులును మిగులవేదాంతులు నగు మన పూర్వ కాలపు బ్రాహ్మణుల వలె మనశ్శాంతిని బొంది గౌర్నమెంటువారొనర్చిన మహోపకారమునకు వారి నభినందించు చున్నాను. ఏలనన స్వధర్మమును మరచిపోయిన మనబ్రాహ్మణసోదరుల కన్నులు దెరచునట్లుచేసినారు. ఇకనైన వీరు ధార్మిక బుద్ధితో భక్తి మార్గమునను సరించి వీర్యవంతులై తేజోధనులై బ్రహ్మానందమును పొందుదురుగాక.

బాబా. (డూడుల్)

# క్రోఁతి.

శా॥ ఆతీక్ష్ణాంశునిఁ బ్రమోల వ్యాకృతుల నీవాలించియే కాంచినా
వా ! తోఁకన్ జను లేరొ యగ్నినిడఁ దత్పట్టంబుఁ బూర్ణాహుతి
ఖ్యాతిం జెందఁగఁజేసినా వటెటు లేలా మిట్ట్రి వీక్షించెదో
క్రోఁతీ ! లోతునుజూచి యీతలకుఁ బ్రాఁకుం బెట్టుమా చేతులన్॥

శా॥ కాతర్యంబును వీడి దుష్టులను ద్రోఁకన్ జట్టి చెండాడినా
వా తెల్వింజెడి యున్నవారలకు జీవంబిచ్చి రక్షించినా
వా ! తారాపథ సీమ నేగితివ ! చప్పట్లూరకే గొట్టునో
క్రోఁతీ ! మారుతిరీతి యేగతిని నీకుం జేకుఱుం జెప్పుమా ? ॥

శా॥ అతీక్ష్ణత్వము లేక పోయినను నాకయ్యారె యీ రూపుకా
దా ! తప్పేమగు నిట్లు కోరుకొనరాదా యన్నవారాశిలోఁ
జేతుల్రావాకో నత్తగుల్లకు మణిశ్రీతోడఁ బోరాడఁగాఁ
గ్రోఁతీ ! యొక్కడలేని రీతులకు నీకుంజెల్లెఁబో దుర్మతీ ! ॥

శా॥ జ్యోతుల్గన్పడఁ జెట్టులెక్కెడవు హుళ్కోయన్న మాత్రాన నీ
చేతస్సుం దలకిందుఁ జేసికొని దీప్స ప్రౌఢవాఘ్ఘుంటికా
వ్రాతప్రోత్థ భయానకాద్భుత విరావం బెట్టు లాలించెదో
క్రోఁతీ! చాలునుజాలు నీ ప్రకృతి యీ కొండెక్కినందిర్గనే॥

శా॥ ఓ తిమ్మా ! యిదె నారికేళమని యెంతో పేర్మి నందీయఁగా
మూతింజేర్చెదు ముక్కుజేరి చెడ వేమోకొట్టి మోగించె ది
ట్లే తార్మారగుచుందుగాని రస మెంతేనిన్ గనన్లే వహా !
క్రోఁతీ ! పంకజసూతి యేమనసుతోఁ గూర్చుండి పుట్టించెనో॥

---

అయ్యా ! మనస్త్రీల పూర్వాచారములను గురించి - ప్రస్తుతాచరణములను గూర్చియు - మీయభిప్రాయమేమి ? కొందరు జాకెట్లు - కొందరు గుండీరవికలు తొడుగుచున్నారుగదా ! నేను ఒకటి రెండు ప్రశ్నించి సదుత్తరము ( తృప్తికరముగా ) బడయలేక పోయితిని. శరీరము ఇతరులకు కనుపించకుండా చేయుటకని వారి వాదము. పూర్వులు మామూలు రవికెలుతొడిగి కాసెబోసి చీరెకట్టినందున వారి పాతివ్రత్యమునకు భంగ మాపాదించెనా ? ఇప్పటి నాగరకత ఆంగ్లేయులను బోలియుండదా ? కనుబొమల మధ్యను సూది మొనలతోఁ బెట్టెడు ( దృష్టిదోష నివారణార్థము బెట్టెడు ) తిలకము ఏహ్యముగా నుండదా ?

పానుగంటి లక్ష్మీనరసింహారావు.

శ్రీకృష్ణుఁడాజ్ఞయొసంగెను. ॥ మయా నసిహతః పూర్వ మేవ యుష్మత్ప్రి యేప్సయా ॥ మీకులాభము చేయఁగోరి ఘటోత్కచునింతవఱకు వధించక యుంటినని కూడఁ జెప్పెను. దుష్టనిగ్రహశిష్టపరిపాలనముకొఱకవతరించిన శ్రీకృష్ణపరమాత్ముఁడిటులఁ బలుకుటలోఁగాని చేయుటలోఁగాని వింతయేమియు లేదు. ఘటోత్కచుఁడుండిన యెడలఁ దనమేనల్లునికుమారునకు రాజ్యము రాదని ఘటోత్కచవధకు శ్రీకృష్ణుఁడు సంతసించెనను కుకల్పన హాస్యాస్పదము. ఘటోత్కచుఁడు రాక్షసుఁడు. అతనికి మానవరాజ్యార్హతాశంకయే కలుగనేరదు.

10 వ ప్రశ్న కుత్తరము.

శ్రీకృష్ణుని యుద్ధసాహాయ్యము కోరఁదలఁచి దుర్యోధనుఁడును నర్జునుఁడును నేకకాలమున నే ద్వారకకు వెళ్లిరి. శ్రీకృష్ణుఁడు నిదురించియున్న సమయమున దుర్యోధనుఁడు ప్రథమమందువచ్చి శిరస్థానమునఁ గూర్చుండెను. అర్జునుఁడు తరువాతవచ్చి పాదస్థానమునఁ గూర్చుండెను. శ్రీకృష్ణుఁడు ప్రప్రథమమున నర్జునునిజూచెను. అనంతరము దుర్యోధనుని జూచెను. అపుడు దుర్యోధనుఁడు నేను ప్రథమమందువచ్చితిని. నాపక్షము రమ్మని యడుగఁగా నర్జునుని మొదటఁజూచితిని. ఆయనకుఁ గూడ సహాయముఁ జేయవలసియున్నది. మీయుభయులలో నర్జునుఁడు చిన్నవాఁడుగనుక నాయన మొదట నేర్చుకొనవలయును. అర్బుదసంఖ్యాకమగు నారాయణగోపాలసైన్య మొకవైపు. నిరాయుధుఁడనగు నేనొకవైపు. ఏర్చుకొనవలసినదని యాసతీయఁగా నిరాయుధుఁడగు శ్రీకృష్ణు నర్జునుఁడేర్చుకొనెను. అర్బుదసంఖ్యాకులగు నారాయణగోపాలురను దుర్యోధనుఁడు స్వీకరించె. కృతవర్మను గోరఁగానాతఁడక్షౌహిణీసైన్యమునిచ్చెను. బలదేవుని దుర్యోధనుఁడు కోరఁగా నే నుభయపక్షములకు సహాయము చేయనని చెప్పెను. తక్కినవారి నుభయులును

గోరలేదు. వా రెవరిపక్షమునను రాలేదు. అంతియెకాని పాండవుల యయోగ్యతవలనఁగాని శ్రీకృష్ణు పలుకఁబడి లేనందునఁగాని వారు పాండవపక్షమున రాలేదని కల్పించుట యసంగతము. ఉద్యోగపర్వము, 6 వ అధ్యాయమున నీకథ వర్ణింపఁబడినది.

11 వ ప్రశ్న కుత్తరము.

బాహ్లీకసోమదత్తాదులను ధర్మజుపక్షమునఁ జేరకుండునట్లు రాజనీతికుశలుఁడగు దుర్యోధనుఁడు చేసెను. ఇదిగాక పాండవులు బలవంతులుగనుక వారికి దుర్యోధనునంత యూడిగములఁ జేసియుండరు. శల్యసత్కారమే యిందుకు నిదర్శనము. రాజసూయయాగమునకు లోగడఁ బాండవులలో నొకరొక రే దిగ్విజయము చేసిరి. కాన వీరిపౌరుషమం దసూయయు నుండియుండివచ్చును. ప్రకృతివిరుద్ధజన్మమే హేతువైనయెడల ధృతరాష్ట్రుఁడు నియోగమువలనఁ గలిగినవాఁడేగనుక నాయన నాశ్రయించియుండరు. ఇదిగాక పూర్వకాలమున దేవకీస్వయంవరమందు సాత్యకితండ్రియగు శిని సకలరాజులను జయించి దేవకీదేవిని వసుదేవునికొఱకుఁ దెచ్చెను. అప్పుడు భూరిశ్రవస్సు తండ్రియగు సోమదత్తుఁడోర్వలేక శినితో యుద్ధము చేసి పరాజితుఁడై కేశాకర్షణపూర్వకముగాఁ బాదాహతుఁడాయెను. అనంతరము సోమదత్తుఁడు మహాదేవు నారాధించి శినియొక్క కుమారుని బాదాహతునిఁ జేయఁదగినకుమారుని దయచేయుమని వేఁడెను. మహాదేవుఁ డట్టివరము నిచ్చెను. నాఁటనుండియు శినిసూనుఁడగు సాత్యకియందు భూరిశ్రవస్సోమదత్తబాహ్లీకులకు ద్వేషము కలదు. అర్జునశిష్యుఁడగు సాత్యకి పాండవపక్షమున నియతముగా వచ్చునుగనుక నతని సాధించుటకై బాహ్లీకసోమదత్తభూరిశ్రవస్సులు దుర్యోధనపక్షమున నిలిచిరి. ఈకథ ద్రోణపర్వము ౧౪౪ అధ్యాయమున వర్ణింపఁబడినది — నిజము తెలియుటకుఁ గొన్ని శ్లోకముల వ్రాసెదను. శ్లో॥ తాం దృష్ట్వా దేవకీం శౌరే

రథస్థాం పురుషర్షభ। నామృష్యత మహాతేజా సోమదత్తశ్శినేర్నృప॥ తయోర్యుద్ధమభూద్రాజన్ దినార్ధం చిత్రమద్భుతం। బాహుయుద్ధం సుబలినోః ప్రసక్తం పురుషర్షభ। శినినా సోమదత్తస్తు ప్రసహ్య భువి పాతితః। అసిముద్యమ్య కేశేషు ప్రసహ్య చ పదాహతః మధ్యే రాజసహస్రాణాం ప్రేక్షకాణాం సమంతతః కృపయా చ పునస్తేన సజీవేతి విసర్జితః॥ తదవస్థః కృతస్తేన సోమదత్తోథ మారిష। ప్రసాదయన్మహాదేవమమర్షవశమాస్థితః। తస్య తుష్టో మహాదేవో వరదానాం మహాప్రభుః వరేణచ్ఛందయామాస సతు వవ్రే వరం నృపః॥ పుత్రమిచ్ఛామి భగవన్యోహిహన్యాచ్ఛినేస్సుతం మధ్యే రాజసహస్రాణాం పదాహన్యాచ్చ సంయుగే॥ తస్య తద్వచనం శ్రుత్వా సోమదత్తస్య పార్థివ ఏవమస్త్వితి తత్రోక్త్వా స దేవోంతరధీయత ఇత్యాది॥ విందానువిందులు శిశుపాలాదులవలె శ్రీకృష్ణవిరోధులు. శ్రీకృష్ణునియందలి ద్వేషమునఁ గౌరవపక్షమున నుండిరి. కాన నిది పాండవాగౌరవమునకుఁ గారణముకాదు.

### 12 వ ప్రశ్నకుత్తరము.

కారణాంతరప్రయుక్తద్వేషముగల యలంబుస నాగకుమార భూరిశ్రవః ప్రభృతులు గాక మిగిలినవారందఱును దాక్షిణ్యమునకు దుర్యోధనపక్షమున నుండినను ధర్మజునకు జయముకోరియే పోరాడిరి. ప్రకృతివిరుద్ధజన్మముగలవార లనుననాదరముగాని పక్షపాతముగాని వారికున్నట్లు తోచదు. భీష్మద్రోణాదులను మహానుభావులనుగా నంగీకరించిరేగాని వారియుత్పత్తినిగాని వారిచరితమునుగాని యాక్షేపించువారు నేఁటివఱకుఁ గనుపించలేరు. అధర్మపక్షమందు మనఃపూర్వకముగా యుద్ధముఁ జేయుటకంటె ధర్మపక్షమునకు మనఃపూర్వకసహాయముచేసి పోషకులకుఁ బ్రాణముల నప్పగించుటయే యుక్తమని వారితలంపు. అది ధర్మవిరుద్ధముగాదు. వీరువా రననేల ? గాంధారీధృతరాష్ట్రులే ధర్మమే జయించునని యాశీర్వదించిరి.

## 13 వ ప్రశ్న కుత్తరము.

కుంతీద్రౌపదీసత్యవతులవిషయ మిదివఱకు వ్రాసితిని. గాంధారి పాతివ్రత్యవిషయమై యెవ్వరికిని సంశయము లేదు.

## 14 వ ప్రశ్న కుత్తరము.

ధృతరాష్ట్రునికుమారుల నామములలోఁ జాలభాగము రమణీయములగునవియే కలవు. యుయుత్సు జలసంధ సమవిందానువింద దుర్ధర్ష సుబాహు దుర్మర్షణ కర్ణవివింశతి శల సత్వ సులోచన చిత్రోపచిత్ర చిత్రాక్ష చారుచిత్ర వరాసన దుర్విగాహ వివిత్సూర్ణనాభ సునాభ నందోపనందక చిత్రబాణచిత్రవర్మసువర్మదుర్విమోచనాయోబాహు మహాబాహు చిత్రాంగ చిత్రకుండల భీమవేగ భీమబల బలవర్ధనోగ్రాయుధ సుషేణ భీమకర్మ చిత్రాయుధ నిషంగి పాశి బృందారక దృఢవర్మ దృఢక్షత్ర సోమకీర్తి దృఢసంధ జరాసంధ సత్యసంధ సదస్సువాగుగ్రశ్రవ ఉగ్రసేన దుష్పరాజ యాపరాజిత విశాలాక్ష దృఢహస్త సుహస్త సువర్చ ఆదిత్యకేతు నాగదత్తాగ్రయాయి కవచ్యుగ్ర భీమరథ వీరబాహ్వాలోలు పాభయానాధృష్య ప్రమథ ప్రమాథి దీర్ఘబాహు మహాబాహు వ్యూఢోరః కనకధ్వజ విరజః ప్రభృతి నామములన్నియు క్షత్రియులకు వాడుకలోనున్నయవియే. దుర్యోధన దుశ్శాసనశబ్దములు దురాధర్షత్వమును సూచించును గనుక నయ్యవి నింద్యములుగావు. బహ్వాశి దుష్కర్ణాదిశబ్దములు కొన్నిశ్రవణకటువులుగా నుండినను బూర్వీకులకు నామములందుఁ బట్టుదలలేకపోవుటచేతను వికృతనామములచేతనైన జీవించియుండినఁజాలునను నమ్మకముతోడను నట్టినామముల నుంచియుందురు. శునశ్శేఫాష్టావక్రాది ఋషినామములను దీర్ఘరోమహ్రస్వరోమాది రాజనామములను గనియున్నవారలము. వక్రనాసరాక్షసాది రాజమంత్రినామములను ముద్రారాక్షసాది

నాటకములలోఁ గనియున్నవారలము. ఇపుడును మనదేశములందుఁ బిచ్చయ్య పెంటయ్య పుల్లయ్య పాపయ్య హాళక్కి మొదలగు నామములనుంచుటయు వారొకప్పుడు విఖ్యాతులైయుండుటయుఁ జూచుచున్నాము. ఇదిగాక సుజాతులగు కౌరవులయందు వ్యాసమహర్షికిఁ గల ద్వేషమే వికృతనామకల్పనకు హేతువైనయెడల ధార్తరాష్ట్రులలోఁ గొందఱియందు ద్వేషముఁ గొందఱియం దనురాగముఁ గలదనియు ద్వేషముకలవారికి దుర్నామములనుంచెననియు ననురాగముగలవారికి మంచినామములనుంచెననియుఁ గల్పించవలసివచ్చును. ధార్తరాష్ట్రులలో మంచినామముకలవారందఱునుఁ బాండవులంబోలి ప్రకృతివిరుద్ధజన్మము గలవారలని చెప్పినయెడలఁ గుంతితో సమముగా గాంధారికిఁగూడ వ్యభిచారము కల్పించినవారగుదురు. కనుక నిట్టి కుకల్పనలు నిర్మూలములు.

15 వ ప్రశ్నకుత్తరము.

యుద్ధానంతరము ధర్మజుఁడు ధృతరాష్ట్రగాంధారులకు శ్రద్ధాభక్తులతో నుపచారము చేయుచుండెడివాఁడు. భీముఁడుదక్క మిగిలినవారందఱునటులే యుపచారముఁ జేయుచుండెడివారలు. భీముఁడుమాత్రము ధీరోద్ధతుఁడు ధార్తరాష్ట్రులవలన నానాశ్రమల నధికముగానందెను. గాన వారియం దాదరము లేకుండెను. శ్లో॥ పాండవా స్సర్వకార్యాణి సంపృచ్ఛన్తిస్మతంనృపం చక్రుస్తేనాభ్యనుజ్ఞాతా వర్షాణి దశ పంచచ । సదాహిగత్వా తేవీరాః పర్యుపాసన్త తంనృపం । పాదాభివందనంకృత్వా ధర్మరాజమతే స్థితాః ॥ పాండవులు యుద్ధానంతరము ధృతరాష్ట్రుఁడు తపస్సుకై వనమునకేఁగువఱకుఁ బదియైదు సంవత్సరములునుఁ బ్రతిదినము ధృతరాష్ట్రునకు సకలకార్యములను విన్నవించి పాదాభివందనముచేసి ధర్మరాజాభిప్రాయప్రకారము ధృతరాష్ట్రుని మతిచేఁ బరిపాలనము చేయుచుండెడివారలు. శ్లో॥ నతాంప్రీతింపరా

మాప పుత్రేభ్యస్సకురూద్వహః । యాంప్రీతింపాండుపుత్రేభ్య స్సదా
వాపతదాన్నృపః ॥ పాండవులవలన ధృతరాష్ట్రుఁడుపొందిన సౌఖ్యమును
దుర్యోధనాదులవలనఁగూడఁ బొందలేదని వర్ణింపఁబడియె. ఇట్టివిష
యములోఁ బాండవులు యుద్ధానంతరము దుర్యోధనపక్షమువారి నాద
రించలేదనుట యసంగతము. తమ కపకారముచేసిన గాంధారీధృత
రాష్ట్రులనే గౌరవించినపు డితరులసంగతి చెప్పనవసరముండదు. ధర్మ
జుఁడు భీముఁడంగీకరించకపోయినను దుర్యోధనాదిసద్గతికల్పనముకై
ద్రవ్యమిచ్చెను. దాని నర్జునాదు లనుమోదించిరి. మహాప్రస్థానపర్వము,
అధ్యాయము ౧. శ్లో॥ తతో యుయుత్సుమానీయ ప్రవ్రజన్ ధర్మ
కామ్యయా । రాజ్యం పరిదదౌసర్వం వైశ్యాపుత్రే యుధిష్ఠిరః॥ ధర్మ
జుఁడు వానప్రస్థ మవలంబింపఁదలఁచి వైశ్యాపుత్త్రుఁడును దన్నాశ్ర
యించినట్టియు ధార్తరాష్ట్రుఁడు నగు యుయుత్సునకు సర్వరాజ్య
మిచ్చెనని చెప్పఁబడినది. శ్లో॥ అభిషిచ్య స్వరాజ్యేచ రాజానంచ పరి
క్షితః॥ పరీక్షిత్తునకుఁ దనరాజ్యమందుఁ బట్టాభిషేకము చేసెనని చెప్పుట
వలనఁ బరీక్షిత్తుకుఁ జక్రవర్తిత్వమునిచ్చి యుయుత్సునకు సర్వరాజ్యము
నందు మంత్రిత్వమునిచ్చెనని గ్రహింపవలసియున్నది. “ అథవాపరివిభ
జ్య దదౌ ” అని సర్వరాజ్యమును విభజించి కొంత పరీక్షిత్తునకును
గొంత యుయుత్సునకును నిచ్చెనని యర్థము చెప్పవచ్చును. కృపా
చార్యులను రాజగురువుగా గౌరవించెను. శ్లో॥ కృపమభ్యర్చ్యచగురు
మథపార్థై రుపస్కృతం । శిష్యం పరీక్షితం తస్మైదదౌ భరతసత్తమ ॥
అనుశ్లోక మీయర్థము చెప్పును. పాండవులు గాంధారీధృతరాష్ట్రుల
నెటులగౌరవించిరనుసంగతి యాశ్రమవాసపర్వ ప్రథమాధ్యాయ
మున వర్ణింపఁబడినది. గ్రంథవిస్తరభీతిచే నాశ్లోకముల వదలి దిఙ్మాత్ర
ము గనుపఱచితిని. ధర్మజుఁడు రహస్యమగు కర్ణోత్పత్తిని గుంతి యు
ద్ధమునకుఁ బూర్వము తనకుఁ జెప్పనందుకు శపించెనుగాని యామెచరి

త్రిము పశ్రిశ స్తముకాదని శపించలేదు. ఈ కథ శా న్తిపర్వమునఁగలదు. కుంతిని బాండవు లాదరించకపోవుటచేత నామె వనవాసమున కేగినదని వీరువ్రాసినవ్రాఁత యసత్యము. ఆశ్రిమవాసపర్వము. అధ్యాయము ౧౭ ॥ కుంతీ॥ శ్లో॥ నాహమాత్మఫలార్థంవై వాసుదేవమచూముదం విపులాయాఃప్రలాపైస్తైః పాలనార్థంచతత్కృతం॥ నాహం రాజ్యఫలం పుత్రాః కామయే పుత్రనిర్జితం। పతిలోకానహంపుణ్యా న్కామయే తపసాభిభో। శ్వశ్రూశ్వశురయోఃకృత్వా శుశ్రూషాం వనవాసినోః। తపసాశోషయిష్యామి యుధిష్ఠిర కళేబరం॥ నివర్తస్వకురుశ్రేష్ఠ భీమసేనాదిభిస్సహ॥ నేను నాలాభముకొఱకు మిమ్ము యుద్ధమునకుఁ బ్రోత్సహించలేదు. పుత్రులకు నీతిని జెప్పుట తల్లులకు విధిగనుక నటులఁజేసితిని. పుత్రనిర్జితసంపత్తితో నా కవసరములేదు. నేను బతిలోకమును బొందెద. ధృతరాష్ట్రగాంధారులకు శుశ్రూషచేయుచు వనమునసివసించి తపస్సుచే దేహత్యాగముచేయుదునని తన్ను విడఁజాలనని ప్రార్థించిన ధర్మజుతోఁ గుంతిచెప్పెను. కనుకఁ బాండవు లెవ్వరికి నన్యాయ మాచరించియుండలేదు. ధృతరాష్ట్రపశుపువారి కెవ్వరికి ననాదరణముచేయలేదు. ముండిచేయిచూపిరని యుపహసించుట వివేకులు చేయఁదగినపని గాదు.

## —* వ్యాసమహర్షి చరితము. *—

వ్యాసమహర్షి యుపరిచరవసు మహారాజపుత్రికయగు సత్యవతి యందుఁ బరాశరమహర్షి వలన నవతరించెను. ఉపరిచరవసు మహారాజు స్ఖలితమగు తనవీర్యము నొక డేగచేతఁ దనపత్నివద్దకుఁబంపఁగా మార్గమధ్యమున యమునకు సమముగా నాకాశమధ్యమున మఱియొక డేగతో నాడేగకుయుద్ధముసంభవించినందునఁబర్ణపుటమునుండి వీర్యము స్ఖలితమై యమునానదిలోఁ బడెను. దాని నొకచేప ద్రింగెను. ఆచేపగర్భమున సత్యవతి కలిగెను. ఆమె బోయలకుఁబ్రభువగు దాశ

రాజుకు దొరకినందున నాయన పోషించి పుత్రికగాఁ బెంచెను. కాన సత్యవతి యుపరిచరవసు మహారాజపుత్రికయేగాని దాశరాజునకౌరస పుత్రిక కాదు. ఈకథ ఆది॥ అ ౬౩ న ప్రసిద్ధము. బ్రహ్మతేజోనిధియగు పరాశరమహర్షివలనఁ ద్రిలోకసుందరియును రాజపుత్రియు నగు సత్యవతియం దవతరించిన వ్యాసమహర్షి దివ్యసుందరవిగ్రహుఁడనుటకు సంశయము లేదు. వ్యాసమహర్షిని దల్లియగు సత్యవతి విచిత్రవీర్యుని కళత్రములందు నియోగవిధిచే సంతానముగని కౌరవవంశము నుద్ధరింపుమని వేడెను. అపుడు వ్యాసమహర్షి యారాజపత్నులిద్దఱు నొకసంవత్సరము నేను జెప్పినవ్రతము యథాశాస్త్ర మాచరించిన యెడల ననంతరము కోరినసంతానము నిచ్చెదను. వ్రతనియమముగల నాతో వ్రతహీనయగుస్త్రీ కలియుటకు వలనుపడదని చెప్పెను. అపుడు సత్యవతి సంవత్సరవిలంబము జరిగినయెడల రాష్ట్ర మరాజకమగుచు నశించును. అవిలంబముగనే భారతవంశము నుద్ధరింపుమని వేడెను. అపుడు వ్యాసమహర్షి యిపుడే సంతానముకావలసినయెడల నేను వికృతరూపముతోడను వికృతగంధముతోడను వికృతవేషముతోడను వచ్చెదను. నావికృతవేషాదుల సహించి నాతోఁగూడినయెడల వారలకు సత్సంతానము కలుగును. ఇది వారికే వ్రతమని యుపదేశించెను. ఆరాజభార్యలలో నొకర్తుక యాఘోరాకారవేషముల సహించలేక కనులుమూసికొనినందున గ్రుడ్డివాఁడు గలిగెను. మఱియొకర్తు వెలవెలఁ బోయినందునఁ బాండువర్ణుఁడగు పాండురాజు కలిగెను. అని మాతృదోషమువలన వారికిట్టిలోపములు కలిగినవని భారతమందుఁ జెప్పఁబడియుండఁగాఁ బితృదోషమువలన నిట్టిలోపములు కలిగినవని యసత్యపువ్యాసముల వ్రాయుట లోకవంచనమగును. నిజము తెలియుట కాశ్లోకములకొన్నిటి నుదాహరించుచున్నాను. ఆదిపర్వము, అధ్యాయము ౧౦౫ వ్యాసఉవాచ

శ్లో॥ తస్మాదహం త్వన్నియోగా ద్ధర్మముద్దిశ్య కారణం ఈప్సితం తే కరి

గీ॥ తలఁప నెసమందు గ్రూడ ఘాతకుల, మఱియు
నర్థమునొసంగి భక్షించి హాత మొనర్చు
క్రయిక ఖాదక ఘాతకత్రయ మొనర్చు
వధము త్రివిధంబరయ్యె యవ్యవిధము తెనరు, ॥ ౧౬౨

ఆ॥ కర్మమునను మదిని గాయంబుచేతను
నెపుడు హింససేయఁడింపు కేని
వాఁడు మృతిజరావివర్జితంబైనయ
త్యున్నతంపుఁబదవి నొందఁగలఁడు, ॥ ౧౬౩

కం॥ ఒక్కఁడు వర్షశతంబులు
మిక్కిలితపమాచరించు మేదినిలోఁ గం
కొక్కఁ డహింసకుఁ డయ్యెను,
నెక్కుడు వీరిరువురం దహింసకుఁడే యౌ, ॥ ౧౬౪

కం॥ ఎడఁడ దయామయుఁడగు జడుఁ
బడయంగాలేనియట్టి బలుకోరికయుఁ గా
బడయంగఁగలఁడు మానవుఁ,
డడుగం బనిలేద యేతదర్థము నింకన్, ॥ ౧౬౫

ఇత్యాదివాక్యములచే హిందూమతధర్మములన్నియు నహింసను బోధించుచునేయున్నవి. కాని యాజ్ఞికీహింస హింసకాదని హిందూ మతధర్మము. చూడుఁడు.

భారతము అనుశాసనికపర్వము, చతుర్థాశ్వాసము.

కం॥ పితృకార్యయజ్ఞముఖముల
శ్రుతిచోదితహింస గీడుసారనేరదు, వి
శ్రుతగుణ మాంసము చవిగో
రి తినం బ్రోలిశ దెగటార్చుక్రియ పాపమగున్, ॥ ౨౬౧

కనుకఁ గొన్నిధర్మము లుత్తమములై యున్నను బౌద్ధమతము

వేదబాహ్యము. అందువలననే భట్టపాదాదులు పూర్వమున దాని ఖండించియుండిరి. బౌద్ధమతస్థుడయ్యు హిందూమతస్థుడనని సత్యవంతుడైన మహాత్ముఁ డేలచెప్పుకొనుచున్నాఁడని శంకింపనలదు. ఆయన సత్యవంతుఁడుకాఁడన్న వానినాలుక వేయిచీలిక లయ్యెడు. కాని తలంపులోనున్న భేదముచే నయథార్థమే యథార్థముగాఁ దోపవచ్చును. శ్రుతిస్మృతి చోదితములన్నియు ధర్మములు కావనియుఁ గతిపముల నియుఁ దోఁచినట్లే యీయనకు హిందూదేశములోనుండినవారు, అనగాఁ గ్రైస్తవేతరు లందఱును హిందూమతస్థులే యని యభిప్రాయము. అందువలననే మ్లేచ్ఛులఁగూడ భారతీయులఁ జేసిరి. మ్లేచ్ఛులు భారతీయులలోఁ గలసినను దమమతధర్మముల వదలిపెట్టనట్లే హైందవుఁడ ననుకొనుచును మహాత్ముఁడు బౌద్ధధర్మానుష్ఠానమునకు విముఖుఁడగుట లేదు. అంతియేకాని యీయన సత్యశీలమునకుఁగాని భూతదయాళుతకుఁగాని యించుకంతయేని లోపముఁగలదని యెట్టిదురాత్ముఁడును జెప్పఁజాలఁడు. కావున హిందూమతధర్మముల నాయన నడుగవలసిన పనియు లేదు. ఆయన యీమతమునకు విరోధినని చాటుకొన్న మాత్రమున వచ్చులోపమును లేదు.

దేశనాయకులును మతగురువులును గాక రెవరెండుహోలండుగారను నొక తెల్లదొరగారి వాక్యమును మనకొక స్మృతివాక్యము కావలసివచ్చినది. ఆయన "హిందూదేశము మొత్తముమీఁద నెలకుఁ బదివేలమంది క్రైస్తవులగుచున్నా" రని వ్రాసియున్నాఁడు. ఇంతంత దేశనాయకులబుద్ధులే యిట్లు పెడత్రోవలం బట్టుచుండ సామాన్యుల మనంబులు చాంచల్యమువహించుట కేమియాశ్చర్యము. కనుకఁ బదివేలమందియు నయ్యెదరు. ఇరువదివేలమందియు నయ్యెదరు. ఆస్తిక మహాజనులారా! శ్లో॥ మన్వత్రివిష్ణుహారీతయాజ్ఞవల్క్యోశనాంగిరాః। యమాపస్తంబసంవర్తాః కాత్యాయనబృహస్పతీ। పరాశర

వ్యాసశంఖలిఖితా దక్షగౌతమౌ। శాతాతపో వసిష్ఠశ్చ ధర్మశాస్త్ర ప్రయోజకాః। ప్రచేతా నారదో యోగీ బోధాయనపితామహౌ। సుమంతుః కాశ్యపో బభ్రుః పైఠీనో వ్యాఘ్ర ఏవచ। సత్యవ్రతో భరద్వాజో గార్గ్యః కార్ష్ణాజినిస్తథా। జాబాలి ర్జమదగ్నిశ్చ లోకాక్షిర్బ్రహ్మసంభవః। ఇతిధర్మప్రణేతార షట్త్రింశదృషయస్స్మృతాః। అను యాజ్ఞవల్క్యస్మృతిప్రకారము మన్వాదులు ౩౬ మంది మనకు ధర్మప్రణేతలుగా నున్నవారు. ఇఁకమీఁద నిమ్నజాత్యుద్ధరణ సంఘమువారి యుపదేశము ప్రకార మీపట్టిక, శ్లో॥ జగద్గురు శ్శంకరాచార్యః కరవీర మఠాధిపః। శ్రీమద్వివేకానందశ్చ బాలగంగాధరో తిలక్। గాంధీమహాత్మాభగవాన్ లాలాలజపతి స్తథా। బరోడాభూమి పాలశ్చ హాలండాంగ్లేయ సంభవః॥ అని మార్చుకొనవలసివచ్చినది. ఇపుడు మార్చుకొనకున్నను రేపు స్వరాజ్యము వచ్చినతర్వాత నేర్పడెడి శాసనములలో మొట్టమొదట వ్యవహారములోఁ బెట్టఁబడునది యిదియు. స్వరాజ్య సంపాదనమునకుఁ బ్రథమసాధన మైనపుడు సంపాదనానంతర మది ప్రధానవ్యాయము కాకతీగదు.

క్రైస్తవమతమువలనఁ గలిగెడి యాముష్మికలాభమునుఁ గోరి కాదు మననిమ్నజాతులవారు తన్మతప్రవిష్టులగుట. మనము మతస్థులను నభిమానముగూడ లేక కేవల కుక్షింభరులగు తమ్ముఁబురుగులవలెఁ జూచుచుఁ దమ యార్థిక నైతికాధ్యాత్మికాభివృద్ధికిఁ గావలసిన యుపకరణంబులఁ గల్పింపకపోవుటచేత. ఇదికరవీరపీఠాధిపతి మొదలగు సత్పురుషుల యభిప్రాయములను మనకు వినిపించి తదనుసారముగా నిమ్నజాత్యుద్ధరణసంఘమువారు చేయు తీర్మానము. ఈతీరుమానము నింకను జూడుఁడు. "ఈశ్వరుఁడిచ్చిన ప్రాణమును కాపాడుకొనుటకు కావలసిన గాలి నీరు ఆహారమునకుగూడ ఈహిందూసంఘములో ఆదీనులు పెట్టి పుట్టకపోవుటచేతను తమమతవిశ్వాసముకొరకై ప్రాణములపోగొట్టి

కొనునంతటి శక్తి చాలక వీరు క్రైస్తవులయ్యుండ జేరుచున్నారు." నిమ్నజాతులవారికిఁ గావలసిన గాలి నీరు నాహారము మనము సాహాయ్యము చేయుట లేదు గదా! వీరి యభిప్రాయము. తినుటకు పెండ్లము బిడ్డం కన్నను సంపాదించి పెట్టవలసినబాధ్యతగాక నిమ్నజాతులవారి యున్నము నీళ్ళు సంపాదించి పెట్టవలసిన బాధ్యతకూడ నగ్రజాతులవారి నెత్తిని బడినది అట్లు వారి యన్నపానాదులు విచారింపకున్నచో వారు పోయి క్రైస్తవుల యుండజేరుదురు. నిమ్నజాత్యుద్ధరణసంఘమువారు రింకను నగ్రజాతులవారి [illegible] వినుఁడు. " చాలమంది తమమతము విశ్వాసము కొరకు పోవుట లేదు. పొట్టకూటికై తమహిందూ[illegible] తమ్ముపెట్టు ఘోరహింసనుండి తప్పించుకొనుటకై స్వమతమును గూడ త్యజించి పోవుచున్నారు. క్రైస్తవమతమునందు యథార్థవిశ్వాసము లేదు. హిందూసాంప్రదాయములయందు వారికున్న విశ్వాసము అగ్రజాతులవారిచే చంపబడినది. మేము హిందువులమని చెప్పుకొనువారికి వారిసంఘముమీదను యేమైన నభిమానమున్నచో దీనికి జవాబేమి చెప్ప గలరు? సిగ్గుపడవలసినదేనా?

అవును, ఈమాటలు కేమియుత్తరము చెప్పఁగలము? ఎంత యూహించినను వీనికి జవాబు తోఁచకుండ నేయున్నయది. సిగ్గుపడ కేమిచేయవలయును? సిగ్గువిడిచి యుపన్యాసవేత్తలగు స్త్రీపురుషులచెంతను సిగ్గుగలవారుపోయి చేయునది యేమియున్నది? సిగ్గుపడి యూరవలను వెడలిపోవలసినదేకదా? ఈవిషయమునఁగూడ నట్లే సిగ్గువడి మద్యపానాదుల మాటలకుంబలె మౌనముద్ర వహించుటయే మనకర్తవ్యము. విసుగుగలిగించెడి యంత్యజాత్యుద్ధరణ సంఘమువారి యీ యంత్యోపదేశమును గూడ నాలకింపుఁడు.

" అంత్యకులజుల నట్టిస్థితిలోనుంచుట న్యాయమా? కుక్కలకన్న పిల్లులకన్న వీరిని నీచముగా జూచుట ధర్మమా? మీవ్యా